# పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక హింస వేధింపుల నివారణా చట్టం అమలు





**పని ప్రదేశాలలో మహిళలపై లైంగిక హింస నివారణ (నియంత్రణ, ఉపాయాలు) చట్టాన్ని అమలు చేయాల్సిన బాధ్యత ప్రభుత్వం మరియు యజమాని ఇద్దరిదీ.**

### లైంగిక హింస కింద వచ్చే విషయాలు/ప్రవర్తనలు:

మహిళ ఇష్టానికి విరుద్ధంగా జరిగే ఈ పనులు/ప్రవర్తనలు (కింద పేర్కొన్నట్లుగా) లైంగిక హింస కిందకు వస్తాయి.

- . ముట్టుకోవడం లేక అనవసరంగా తాకాలనుకోవడం
- శారీరక సంబంధాన్ని పెట్టుకోవాలని కోరడం, ఆశించడం
- లైంగికపరమైన మాటలు మాట్లాడడం, చేష్టలు చేయడం
- లైంగిక సంబంధమైన చిత్రాలు, తదితర సామగ్రిని చూపించడం

సాధారణంగా పని ప్రదేశాలలో ఇటువంటి పనులన్నీ మహిళల్లో అభద్రతని కలిగిస్తాయి. చాలాసార్లు ఈ పనులు పని ప్రదేశాలలో వారి ప్రగతికి అడ్డంకిగా లేదా హాని కలిగించేవిగా అవుతాయి.

### చట్టం పరిధిలోకి వచ్చే పని ప్రదేశాలు:

కింద పేర్కొనబడిన పని ప్రదేశాలలో, పనిచేసేటప్పుడు ఎప్పుడైనా, ఎక్కడైనా లేక పనికి సంబంధించి లైంగిక హింస జరిగినప్పుడు చట్టపరమైన చర్య తీసుకోవచ్చు.

సంఘటిత రంగం – ప్రైవేటు, ప్రభుత్వ కార్యాలయాలు, ప్రభుత్వేతర సంస్థలు (ఎన్జీఓలు), ఆస్పత్రులు, పాఠశాలలు, కళాశాలలు, క్రీడా సంస్థలు మరియు పోటీలు జరిగే ప్రదేశాలు మొదలైనవి.

అసంఘటిత రంగం – ఇటుక బట్టీలు, ఉపాధిహామీ పనుల ప్రదేశాలు, కిరాణ దుకాణాలు, వ్యవసాయ, భవన నిర్మాణ రంగాలు, ఇళ్ళలో పనిచేసేవారు మొదలైనవి.





### సంఘటిత క్షేత్రాలలో యజమాని బాధ్యత:

- లైంగిక హింసకి సంబంధించిన ఫిర్యాదుల విచారణ కోసం, ఆంతరంగిక విచారణ కమిటి (ఐ.సి.సి)ని ఏర్పాటు చేయాలి.
- ఐ.సి.సి సూచనలను అనుసరించి దోషిపై చర్యలు తీసుకోవాలి.
- పని ప్రదేశాలలో లైంగిక హింస జరగకుండా చూసుకోవడానికి ఉద్యోగులలో / పనివారిలో చైతన్యాన్ని తీసుకురావాలి.

### అసంఘటిత రంగం మరియు 10 మందికన్నా తక్కువ ఉద్యోగులు ఉన్న సంఘటిత రంగ సంస్థల కోసం

ప్రభుత్వం ద్వారా నియుక్తులైన జిల్లా అధికారి బాధ్యతలు:

- స్థానిక ఫిర్యాదుల కమిటి (ఎల్.సి.సి)ని ఏర్పాటు చేయాలి.
- లైంగిక హింస కేసులను నమోదు చేయడానికి నగరం మరియు గ్రామీణ క్షేత్రాలలోని వార్డ్ / మున్సిపాలిటీ / తాలూకా / బ్లాక్ / తహసీల్ స్థాయి నోడల్ అధికారిని అపాయింట్ చేయాలి.
- ఎల్.సి.సి. సూచనల ప్రకారం దోషికి వ్యతిరేకంగా చర్య తీసుకోవాలి.
- మహిళల హక్కుల పట్ల చైతన్యాన్ని తీసుకురావాలి.

BHUMIKA
BHUMIKA WOMEN'S COLLECTIVE
Website: www.bhumikawomenscollective.com

Translation & Printing Support: UN WOMEN

PLD
PARTNERS FOR LAW IN DEVELOPMENT
www.pldindia.org